# స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు ది.05-11-2021 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ,
విజయవాడ, తేది: 03-11-2021. విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/90- ది.07-10-2021న జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట.

2/91- స్థాయి సంఘము వారు తీర్మానము నెం.15/2020-2021, తేది.28-06-2021న చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థచే శాశ్వత ప్రాతిపదికన నడపబడుచున్న మాతా శిశు రక్షణ కేంద్రములు:

1) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రామరాజ్యనగర్, 2) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ రాజీవ్ నగర్, మరియు 3) మున్సిపల్ మెటర్నిటీ హోమ్ కృష్ణలంక ఏరియాల నందు మూడు మెటర్నిటీ సెంటర్లలో వైద్య సేవలు అందించుటకుగాను 15 మంది వైద్య సిబ్బందిని కాంట్రాక్టు పద్ధతిపై నియమించి కొనసాగించుట జరుగుచున్నది. సదరు కాంట్రాక్టు కాలపరిమితి ది.31-03-2021న ముగిసినందున వారి యొక్క సర్వీసులు అత్యవసరమైనందున తిరిగి ది.01-04-2021 నుండి ది.31-03-2022 వరకు ఒక సంవత్సరము పాటు కాంట్రాక్టును పొడిగించుటకుగాను సదరు అంశమును స్థాయి సంఘము వారి ముందుంచగా, స్థాయి సంఘం వారి తీర్మానము నెం.15/2020-2021, తేది.28-06-2021 నందు 6 నెలల కాలమునకు ఆమోదించడమైనది.

కౌన్సిల్ వారి తీర్మానము నెం.269/2021-2022, తేది.17-04-2021 ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ యందు ఒక మగ మరియు ఒక ఆడ యం.బి.బి.యస్. డాక్టర్లను కాంట్రాక్టు పద్ధతిపై నెలకు రూ.53,495/- గౌరవ వేతనముపై నియమించుటకు పత్రికా ప్రకటనను ఇవ్వగా డాక్టర్ మట్టా మౌనిక మరియు డాక్టర్ యార్లగడ్డ వెంకట దుర్గా మహేష్ గారు అప్లయి చేసికొనియున్నారు. డాక్టర్ మట్టా మౌనికకు మరియొక చోట ఉద్యోగం వచ్చినందున ఆమె విజయవాడ నగరపాలక సంస్థలో జాయిన్ అయ్యివుండలేదు మరియు డాక్టర్ యార్లగడ్డ వెంకట దుర్గా మహేష్, యం.బి.బి.యస్.గారు ది.07-07-2021 నుండి కృష్ణలంక మెటర్నిటీ సెంటర్ నందు పని చేయుచున్నారు.

సదరు 15 మంది పారా మెడికల్ సిబ్బంది మరియు యం.బి.బి.యస్. డాక్టర్ యొక్క సేవలు అత్యవసరం, ప్రస్తుతము కోవిడ్-19 3వ దశ, సీజనల్ వ్యాధులు, గర్భిణీల పరీక్షలు, ఇతర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేసి, చికిత్స చేయుచున్నందున వారి యొక్క సేవలను కాంట్రాక్టు పద్ధతిపై మరియొక 6 నెలలు పాటు అనగా ది.01-10-2021 నుండి 31-03-2022 వరకు పొడిగించవలసియున్నది. సదరు 15 మంది వైద్య సిబ్బంది మరియు యం.బి.బి.యస్. డాక్టర్ నకు చెల్లించుచున్న వేతనముల వివరములు ఈ దిగువన పేర్కొనబడినవి.

| క్రమ సంఖ్య | హోదా | పని చేయుచున్న సిబ్బంది | ప్రతి నెల వారికి చెల్లించు చున్న వేతనము రూ. | 6 నెలలకు అవసరమగు వ్యయం |
|---|---|---|---|---|
| 1 | వైద్యులు | 1 | 27,000 | 27,000 X 1X6 = 1,62,000 |
| 2 | డెంటల్ అసిస్టెంట్ సర్జన్ | 3 | 35,000 | 35,000 X 3 X 6 = 6,30,000 |
| 3 | యం.బి.బి.యస్. డాక్టర్ | 1 | 53,495 | 53,495 X1X 9 = 4,81,455 |
| 4 | స్టాఫ్ నర్సులు | 3 | 25,000 | 25,000 X 3 X 6 = 4,50,000 |
| 5 | హెల్త్ అసిస్టెంట్స్ | 2 | 15,000 | 15,000 X2 X 6 = 1,80,000 |
| 6 | ల్యాబ్ టేక్నిషియన్ | 2 | 25,000 | 25,000X 2 X 6 = 3,00,000 |
| 7 | ఆయాలు | 1 | 15,000 | 15,000 X 1 X 6 = 90,000 |
| 8 | ల్యాబ్ అటెండెంట్స్ | 3 | 20,000 | 20,000 X 3 X 6 = 3,60,000 |
| **మొత్తము** | | **16** | | **రూ.26,53,455-00 లు** |

కావున ప్రస్తుతము పని చేయుచున్న 15 మంది మెడికల్ సిబ్బంది మరియు 1 యం.బి.బి.యస్ డాక్టర్ యొక్క కాంట్రాక్టు కాలపరిమితిని ది.01-10-2021 నుండి ది.31-03-2022 వరకు మరియొక 6 నెలలు పొడిగించుటకు మరియు వేతనములు చెల్లించుటకు 6 నెలలకు అగు వ్యయం రూ.26,53,455/-లను 2021-2022 సంవత్సరము బడ్జెట్ లో కాంట్రాక్టు సిబ్బంది వేతనము క్రింద చూపబడిన రూ.1,00,00,000/- (ఒక కోటి రూపాయలు) (210-10-11) ప్రొవిజన్ నుండి చెల్లించుటకు గాను స్థాయి సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్ 1-108726/2017)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.61, తేది.06-09-2021 నందు పరిశీలన నిమిత్తము వాయిదా వేయడమైనది. & స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.74, తేది.07-10-2021 నందు వాయిదా వేయడమైనది.)***

3/92- విజయవాడ నగరము నందలి కాలువ ఒడ్డున నివశించు వారికి మరియు రోడ్డును వెడల్పు చేసిన్నప్పుడు గృహములను కోల్పోయిన వారికి ప్రత్యామ్నాయముగా జక్కంపూడి కాలనీ నందు విజయవాడ నగరపాలక సంస్థ ఇళ్ళను నిర్మాణము చేసి సదరు నిర్వాసితులకు ఇళ్ళను కేటాయింపు చేసినది.

సదరు జక్కంపూడి కాలనీ నిర్వాసితులకు నిర్మించి కేటాయింపు చేసిన ఇళ్ళు విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోనికి రాదు. సదరు ప్రాంతము జక్కంపూడి గ్రామ పంచాయితి పరిధిలో ఉన్నది. కావున అక్కడ పారిశుధ్య పని వారల పోస్టులు లేనందున అక్కడ కేటాయింపు చేసిన 8,000 గృహములలో సుమారుగా 40,000 మంది జనాభా నివసించుచున్నందున సదరు గ్రామవాసులు నివశించు ప్రదేశములో రోడ్డు ఊడ్చుట, పారిశుధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించుట మొదలగు కార్యక్రమములను నిర్వహించుటకు పారిశుధ్య కార్మికులు అవసరమైనందున అక్కడ ఉన్న జనాభా ప్రాతిపదికన మరియు రోడ్ల విస్తీర్ణమునకు అనుగుణముగా 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రి అవసరమై ఉన్నారు.

కావున, కౌన్సిల్ వారి తీర్మానము నెం. 4, తేది.13-05-2020 హెల్త్ సెక్షన్ ఫైల్ నెం.Rc.F2-108391/2020 ప్రకారము ఒక సంవత్సర కాలం పాటు జక్కంపూడి ఏరియాకు శానిటేషన్ వర్కర్లను సప్లై చేయుటకు ఇ-ప్రొక్యుర్ మెంట్ ద్వారా టెండర్లు పిలవటం జరిగినది. మరల జక్కంపూడి కాలనీ నందు ఇంకొక 6 నెలల కాలానికి 41 మందిని ఇ-ప్రొక్యుర్ మెంట్ ద్వారా టెండర్లు పిలుచుటకు యు.ఓ. నోట్ ద్వారా CMOH వారు కోరియున్నారు.

కావున, సదరు పారిశుధ్య పని నిమిత్తము 6 నెలల కాలమునకు గాను 40 మంది పారిశుధ్య కార్మికులు మరియు ఒక శానిటరీ మేస్త్రీని కలుపుకొని మొత్తము 41 మందికి ప్రస్తుతము DWCUA/CMEY వర్కర్లకు చెల్లించుచున్న విధముగా అనగా ఒక నెలకు ఒక వర్కరునకు రూ.12,000/- మరియు ESI @ 3.25% మరియు EPF @ 13% చొప్పున మరియు కాంట్రాక్టరు కమీషన్ 5% ప్రొవిజన్ చూపగా ఒక నెలకు అయ్యే వ్యయము రూ.5,96,550/- కాగా 6 నెలల కాలమునకు రూ.35,79,300/- లు అంచనా వేయడమైనది.

కావున, సదరు జక్కంపూడి కాలనీ నందు 41 మంది పనివారలను 6 నెలల కాలము పాటు పారిశుధ్య పనికి అగు అంచనాలు రూ.35.80 లక్షలు మొత్తమును నగరపాలక సంస్థ జనరల్ బడ్జెట్ నుండి మంజూరు చేయుటకు మరియు 41 మందిని ఇ-ప్రొక్యుర్ మెంట్ పద్దతిపై టెండర్లను పిలుచుటకు స్థాయి సంఘము వారి ముందు ఉంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.V1-108391/2020)

***(స్థాయీ సంఘం వారి తీర్మానము నెం.85, తేది.07-10-2021 నందు వాయిదా వేయడమైనది.)***

4/93- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/9/57, తేది.06-09-2021 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఈ దిగువ సమాచారము సమర్పించటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధి నందలి సర్కిల్-I రెవిన్యూ వార్డ్ నెం.39, అసెస్మెంట్ నెం.1073165869, పాత అసెస్మెంట్ నెం.415145 శ్రీ జూటూరు చంద్ర మోహన్ & భరతలక్ష్మి గార్ల పేరుతో 39వ వార్డ్ లో కోడూరు క్యాసిట అపార్ట్ మెంట్ లో డోర్ నెం.11-62-115 గల ఫ్లాట్ కలదు. విజయవాడ నగరపాలక సంస్థ వారు అసెస్మెంట్ నెం.1073165869నకు ది.01-04-2011 నుండి ఆస్థి పన్ను రూ.2450.13 నుండి రూ.5541.00లు పెంచియున్నారు. సదరు పెంపుదలకు

సంబంధించి అస్సెస్సీదారుడు విజయవాడ నందలి 1 వ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు యందు పన్ను పెంపుదలను విభేదిస్తూ వ్యాజ్యము నెం.4/2012 వేయబడినది. సదరు వ్యాజ్యము నెం.4/2012 నందు గౌరవ కోర్టు వారు సదరు అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించి ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరము నుండి పాత పన్నును రూ.2450.13లు అమలుచేయవలసినదిగా ది.25-04-2013న తమ ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

2018వ సంవత్సరము నందు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్తిపన్నులకు సంబంధించిన డేటా మొత్తము CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించి ఆస్తిపన్ను అర్ధ సంవత్సరమునకు రూ.2450.13లు CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు ది.01-04-2011 నుండి అనుసంధానము కాబడియుండలేదు.

కనుక కోర్టు ఉత్తర్వుల ప్రకారము ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా సదరు అసెస్మెంట్ నెం.1073165869 నకు సంబంధించిన ఆస్తిపన్ను డిమాండును సరిచేసి వడ్డీ మాఫీ చేయుటకు గాను ప్రతిపాదించటమైనది.

| క్రమ సంఖ్య | కాలవ్యవధి | పెంపుదల చేయబడిన పన్ను | కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను | అపరాధ రుసుము |
|---|---|---|---|---|
| 1 | 2011-2012-1 | 5,541 | 2,450.13 | 0 |
| 2 | 2011-2012-2 | 5,541 | 2,450.13 | 0 |
| 3 | 2012-2013-1 | 5,541 | 2,450.13 | 0 |
| 4 | 2012-2013-2 | 5,541 | 2,450.13 | 0 |
| 5 | 2013-2014-1 | 5,541 | 2,450.13 | 352 |
| 6 | 2013-2014-2 | 5,541 | 2,450.13 | 7,553 |
| 7 | 2014-2015-1 | 5,541 | 2,450.13 | 6,776 |
| 8 | 2014-2015-2 | 5,541 | 2,450.13 | 6,221 |
| 9 | 2015-2016-1 | 5,541 | 2,450.13 | 5,666 |
| 10 | 2015-2016-2 | 5,541 | 2,450.13 | 5,000 |
| 11 | 2016-2017-1 | 5,541 | 2,450.13 | 4,426 |
| 12 | 2016-2017-2 | 5,541 | 2,450.13 | 3,760 |
| 13 | 2017-2018-1 | 5,541 | 2,450.13 | 5,844 |
| 14 | 2017-2018-2 | 5,541 | 2,450.13 | 5,400 |
| 15 | 2018-2019-1 | 5,541 | 2,450.13 | 4,680 |
| 16 | 2018-2019-2 | 5,541 | 2,450.13 | 3,960 |
| 17 | 2019-2020-1 | 5,541 | 2,450.13 | 3,240 |
| 18 | 2019-2020-2 | 5,541 | 2,450.13 | 2,520 |
| 19 | 2020-2021-1 | 5,541 | 2,450.13 | 1,680 |
| 20 | 2020-2021-2 | 5,541 | 2,450.13 | 1,080 |

| | | | | |
|---|---|---|---|---|
| 21 | 2021-2022-1 | 5,541 | 2,450.13 | 360 |
| 22 | 2021-2022-2 | 5,541 | 2,450.13 | 0 |
| మొత్తము | | | | 68,518 |

కావున అసెస్మెంట్ నెం.1073165869నకు సంబంధించిన ఆస్తిపన్ను రూ.2450.13, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుము రూ.68518.00 మాఫీ చేయుటకుగాను సమర్పించిన సమాచారమును స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.A2-154856/2011)

5/94- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/10/58, తేది.06-09-2021 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఈ దిగువ సమాచారము సమర్పించటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-I (రెవిన్యూ), వార్డ్ నెం.39 నందలి అసెస్మెంట్ నెం.1073024415 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గారి పేరుతో డోర్ నెం.11-62-115లో కలదు. మరియు సదరు ఆస్థి బ్రహ్మచారి బావాజీ మఠంగా మనుగడలో కలదు మరియు సదరు ఆస్థి ఎండోమెంట్ డిపార్టుమెంట్ వారికి చెందియున్నది. మరియు అసెస్మెంట్ నెం.1073024416 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్, గారి పేరుతో డోర్ నెం.11-62-117, వార్డు నెం.39 లో కలదు. అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416లకు సంబంధించి హైదరాబాద్ (హైకోర్టు) నందలి కోర్టు యందు పన్ను విధింపును విభేదిస్తూ వ్యాజ్యము నెం.37/2013 మరియు 14/2013 లుగా దాఖలు చేయబడిన నేపధ్యములో సదరు ఆస్తులకు సంబంధించి పన్ను వసూళ్ళు నిలిచిపోయినవి. అందుపై 2015 సంవత్సరం నందు గౌరవ హైకోర్టు వారు సదరు కేసును పరిష్కరించుటకుగాను "మీడియేషన్ కమిటి" ఏర్పాటు చేసియున్నారు. అందుపై సదరు అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించి ఆస్తి యజమాని "మీడియేషన్ కమిటి" ముందు హాజరై, సదరు అసెస్మెంట్ నెం.1073024415నకు అర్ధ సంవత్సరమునకు రూ.32,500/-, ది.01-04-2011 నుండి చెల్లించుటకు అంగీకరించియున్నారు. అటులనే అసెస్మెంట్ నెం.1073024416 నకు అర్థ సంవత్సరమునకు రూ.35,000/-, ది.01-04-2011 నుండి చెల్లించుటకు అంగీకరించి యున్నారు. సదరు అస్సెస్సీదారుని యొక్క అంగీకారము ననుసరించి గౌరవ హైకోర్టు వారు సదరు అసెస్మెంట్ నెం.1073024415నకు ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.32,500/-లు చెల్లించవలసినదిగా ది.04-10-2015న తమ ఉత్తర్వులు నందు పేర్కొనినారు. మరియు అసెస్మెంట్ నెం.1073024416నకు ది.01-04-2011 నుండి అర్ధ సంవత్సరమునకు రూ.35,000/-లు చెల్లించవలసినదిగా ది.04-10-2015న తమ ఉత్తర్వులు నందు పేర్కొనినారు.

విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్తిపన్నులకు సంబంధించిన డేటా మొత్తము 2018వ సంవత్సరము నందు CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.1073024415 సంబంధించి ఆస్తిపన్ను అర్ధ సంవత్సరమునకు రూ.32,500/- మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించి ఆస్తిపన్ను అర్ధ

సంవత్సరమునకు రూ.35,000/- CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు ది.01-04-2011 నుండి అనుసంధానము కాబడియుండలేదు.

గౌరవ కోర్టు ఉత్తర్వుల ప్రకారము ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా సదరు అసెస్మెంట్ నెం.1073024415 మరియు అసెస్మెంట్ నెం.1073024416 లకు సంబంధించిన ఆస్తిపన్ను డిమాండును సరిచేసి వడ్డీ మాఫీ చేయుటకు గాను ప్రతిపాదించటమైనది.

| క్రమ సంఖ్య | కాల వ్యవధి | అసెస్మెంట్ నెం.1073024415 | | | అసెస్మెంట్ నెం.1073024416 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | పాత పన్ను | కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను | అపరాధ రుసుము | పాత పన్ను | కోర్టు ఉత్తర్వుల ప్రకారము నిర్ణయించిన పన్ను | అపరాధ రుసుము |
| 1 | 2011-2012-1 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 2 | 2011-2012-2 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 3 | 2012-2013-1 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 4 | 2012-2013-2 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 5 | 2013-2014-1 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 6 | 2013-2014-2 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 7 | 2014-2015-1 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 8 | 2014-2015-2 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| 9 | 2015-2016-1 | 33,891 | 32,500 | 19,314 | 36,597 | 35,000 | 0 |
| 10 | 2015-2016-2 | 33,891 | 32,500 | 45,228 | 36,597 | 35,000 | 0 |
| 11 | 2016-2017-1 | 33,891 | 32,500 | 41,214 | 36,597 | 35,000 | 0 |
| 12 | 2016-2017-2 | 33,891 | 32,500 | 37,200 | 36,597 | 35,000 | 0 |
| 13 | 2017-2018-1 | 33,891 | 32,500 | 33,186 | 36,597 | 35,000 | 0 |
| 14 | 2017-2018-2 | 33,891 | 32,500 | 30,510 | 36,597 | 35,000 | 0 |
| 15 | 2018-2019-1 | 33,891 | 32,500 | 26,442 | 36,597 | 35,000 | 0 |
| 16 | 2018-2019-2 | 33,891 | 32,500 | 22,374 | 36,597 | 35,000 | 0 |
| 17 | 2019-2020-1 | 33,891 | 32,500 | 18,306 | 36,597 | 35,000 | 19,764 |
| 18 | 2019-2020-2 | 33,891 | 32,500 | 14,238 | 36,597 | 35,000 | 15,372 |
| 19 | 2020-2021-1 | 33,891 | 32,500 | 9,492 | 36,597 | 35,000 | 10,248 |
| 20 | 2020-2021-2 | 33,891 | 32,500 | 6,102 | 36,597 | 35,000 | 6,588 |
| 21 | 2021-2022-1 | 33,891 | 32,500 | 2034 | 36,597 | 35,000 | 2196 |
| 22 | 2021-2022-2 | 33,891 | 32,500 | 0 | 36,597 | 35,000 | 0 |
| మొత్తము వడ్డీ: | | | | 3,05,640 | | | 54,168 |

కావున అసెస్మెంట్ నెం.1073024415నకు సంబంధించిన ఆస్తిపన్ను రూ.32,500/-, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుమును రూ.3,05,640/- మరియు అసెస్మెంట్

నెం.1073024416నకు సంబంధించిన ఆస్తిపన్ను రూ.35,000/-, ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండును సరిచేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుమును రూ.54,168/- మాఫీ చేయుటకుగాను సమర్పించిన సమాచారమును స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.A2-137731/2011)

6/95- విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.SC/2020-2021/11/59, తేది.06-09-2021 నందు పూర్తి వివరములతో తదుపరి సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించియున్నారు. అందుపై ఈ దిగువ సమాచారము సమర్పించటమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-I పరిధిలో రెవిన్యూ వార్డు నెం.31 నందలి అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (క్రొత్తది), ERP No.1073011705 గల ఆస్తి కరస్పాండెంట్, టేనర్ మెమోరియల్ స్కూలు, వారి పేరుతో కలదనియూ, సదరు ఆస్తి మొత్తమును స్కూల్ కొరకు మాత్రమే ఉపయోగించుచున్నామని మరియు ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా పేద పిల్లలకు విద్యను అందించుచున్నామనియూ, కావున ఆస్తిపన్ను నుండి జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వవలసినదిగా కోరియున్నారు.

సదరు ఆస్తిని పరిశీలించగా పైన తెలిపిన అసెస్మెంట్ నెంబరు గల ఆస్తి టేనర్ మెమోరియల్ స్కూల్ వారి ఆధీనములో కలదు. సదరు ఆస్తి నేల & మొదటి అంతస్తులుగా కలవు. సదరు భవనము నందు స్కూల్ యొక్క కార్యాకలాపములు మాత్రమే నిర్వహించబడుచున్నవి మరియు ఎటువంటి వ్యాపార సంబంధిత కార్యాకలాపములు నిర్వహించుట లేదు.

గతములో అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (క్రొత్తది) మరియు ERP No.1073011705 నకు సంబంధించిన ఆస్తికి 01-04-98, 01-04-2001, 01-04-2007 మరియు ఉత్తర్వుల సంవత్సరములకు HMC Act 202 (1) (bb) ప్రకారము ఆస్తిపన్ను నందు జనరల్ టాక్స్ మినహాయింపు ఇవ్వటమైనది. మరియు సదరు స్కూలు యాజమాన్యము వారు 31-03-2011 వరకు ఆస్తిపన్ను చెల్లించియున్నారు.

2018వ సంవత్సరం నందు విజయవాడ నగరపాలక సంస్థ యొక్క మొత్తము ఆస్తి పన్నులకు సంబంధించిన డేటా మొత్తము CDMA రెవిన్యూ మాడ్యూల్ నకు అనుసంధానము చేయబడినది. అందుపై అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (క్రొత్తది) ERP No.1073011705 నకు సంబంధించిన ఆస్థిపన్ను నుండి జనరల్ టాక్స్ రూ.7083/- మినహాయింపు ఇచ్చి మిగిలిన సర్వీసు ఛార్జీలు రూ.9127/-లు 01-04-2011 నుండి సదరు అసెస్మెంట్ నకు CDMA రెవిన్యూ మాడ్యూల్ నందు డిమాండు అనుసంధానము కాబడియుండలేదు.

ఈ దిగువ పట్టికలో సూచించిన విధముగా ఆస్తిపన్ను డిమాండును సరిచేసి వడ్డీ మాఫీ చేయుటకుగాను ప్రతిపాదించడమైనది.

| వరుస సంఖ్య | కాలవ్యవధి | పాత పన్ను రూ. | జనరల్ టాక్స్ కి మిహాయింపు ఇవ్వగా మిగిలిన సర్వీసు ఛార్జీలు రూ. | అపరాధ రుసుము రూ. |
|---|---|---|---|---|
| 1 | 2011-12/1 | 16,660/- | 9,127/- | 0 |

| | | | | |
|---|---|---|---|---|
| 2 | 2011-12/2 | 16,660/- | 9,127/- | 27,041/- |
| 3 | 2012-13/1 | 16,660/- | 9,127/- | 34,758/- |
| 4 | 2012-13/2 | 16,660/- | 9,127/- | 33,138/- |
| 5 | 2013-14/1 | 16,660/- | 9,127/- | 31,842/- |
| 6 | 2013-14/2 | 16,660/- | 9,127/- | 29,898/- |
| 7 | 2014-15/1 | 16,660/- | 9,127/- | 27,630/- |
| 8 | 2014-15/2 | 16,660/- | 9,127/- | 26,010/- |
| 9 | 2015-16/1 | 16,660/- | 9,127/- | 24,390/- |
| 10 | 2015-16/2 | 16,660/- | 9,127/- | 22,446/- |
| 11 | 2016-17/1 | 16,660/- | 9,127/- | 20,502/- |
| 12 | 2016-17/2 | 16,660/- | 9,127/- | 18,558/- |
| 13 | 2017-18/1 | 16,660/- | 9,127/- | 16,614/- |
| 14 | 2017-18/2 | 16,660/- | 9,127/- | 15,318/- |
| 15 | 2018-19/1 | 16,660/- | 9,127/- | 13,320/- |
| 16 | 2018-19/2 | 16,660/- | 9,127/- | 11,322/- |
| 17 | 2019-20/1 | 16,660/- | 9,127/- | 9,324/- |
| 18 | 2019-20/2 | 16,660/- | 9,127/- | 7,326/- |
| 19 | 2020-21/1 | 16,660/- | 9,127/- | 4,995/- |
| 20 | 2020-21/2 | 16,660/- | 9,127/- | 3,330/- |
| 21 | 2021-22/1 | 16,660/- | 9,127/- | 1,332/- |
| 22 | 2021-22/2 | 16,660/- | 9,127/- | 0 |

కావున అసెస్మెంట్ నెం.3244A/4 (పాతది), 28990 (కొత్తది), ERP No.1073011705నకు సంబంధించిన సర్వీసు ఛార్జీలు రూ.9127/-లు ది.01-04-2011 నుండి CDMA రెవిన్యూ మాడ్యుల్ నందు డిమాండును సరి చేయుటకు మరియు ది.01-04-2011 నుండి గల అపరాధ రుసుము రూ.3,79,094/-, మాఫీ చేయుటకు గాను సమర్పించిన సమాచారమును స్థాయీ సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.A3-28127/2007)

7/96- శ్రీమతి కే. హేప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారు తను గతంలో జగ్గయ పేటలోని కమ్యూనిటి హెల్త్ & న్యూట్రిషన్ సెంటర్ నందు పనిచేసినాననియు, ప్రస్తుతం హెల్త్ ఎడ్యుకేటర్ గా మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, నందు పని చేయుచున్నాననియు, తన కుమార్తెకు ఆక్సిడెంట్ కారణంగా విజయవాడ నందు ట్రీట్మెంట్ తీసుకొనుట మరియు ఆమెకు సహాయంగా ఉండవలసిన అవసరం ఉన్నందున తన పరిస్థితుల దృష్ట్యా తనను విజయవాడ నగరపాలక సంస్థ నందలి ఏదైనా పోస్టు నందు ఫారన్ సర్వీస్ క్రింద నియమించవలసినదిగా కోరినారు.

నగర పాలక సంస్థ నందు డిసెంబర్ 2020 నుండి DSO పోస్టు ఖాళిగా ఉన్నది. సదరు DSO పోస్టు యొక్క జీతపు స్కేలు (28940-78910) మరియు హెల్త్ ఎడ్యుకేటర్ యొక్క జీతపు

స్కేలు (28940-78910) సమానంగా ఉన్నందున మరియు శ్రీమతి కే. హెప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారు తన జీతము ఇదివరకే 010 ట్రెజరీ హెడ్ ఆఫ్ ఎకౌంటు నుండి పొందుచున్నందున వారికి చెల్లించు జీత భత్యములకు సంబంధించిన నగర పాలక సంస్థ ఎటువంటి భారము వహించినవసరము లేదు.

కావున, శ్రీమతి కే. హెప్సిబా విక్టర్, హెల్త్ ఎడ్యుకేటర్ గారిని ఫారన్ సర్వీస్ క్రింద విజయవాడ నగర పాలక సంస్థ లోని DSO పోస్టు నందు నియమించుటకు మెడికల్ & హెల్త్ డిపార్ట్మెంట్, వారిని కోరుటకు అనుమతి కోరుచూ స్థాయి సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(C1-105272/2021, ENo-879964)

8/97- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-II కార్యాలయము పరిధిలో 21 వార్డు నందు M/s.మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం పేరుతో గల ఆస్థి అసెస్మెంట్ నెం.1073086647, 1073086648 మరియు 1073086649 నకు గవర్నమెంట్ వారి ఉత్తర్వులు G.O.Ms.No.110, తేది.08/03/2019, MA & UD (A2) Department ఆస్థి పన్ను నుండి 75% మినహాయింపు మంజూరు చేయబడినది.

సదరు ఆస్దిని గతములో కమ్యూనిస్ట్ పార్టీ అఫ్ ఇండియా (మార్క్సిస్ట్) వారి వద్ద నుండి M/s.మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం వారు Doc.No.3510/2019, ది.16/04/2019 నందు Joint Sub Registrar వారి వద్ద 10 సం.ల పాటు అనగా 01-04-2019 నుండి 31/03/2029 వరకు Lease Deed రిజిస్ట్రేషన్ చేయించుకొనియున్నారు. ఈ డాక్యుమెంట్ ను అనుసరించి ది.05/12/2019న ధరఖాస్తు దారు కోరిన విధంగా మ్యుటేషన్ చార్జీలు కట్టించి సదరు అస్సెస్మెంట్స్ కు ఆస్థి పన్ను M/s.మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంగా పేరు మార్పు చేయడం జరిగినది.

ప్రస్తుతము సదరు ఆస్దికి సంబందించిన అస్సెస్మెంట్స్ వివరములు:

| వ. సంఖ్య | అస్సెస్మెంట్ నెం. | అర్ధ సం. పన్ను | పీరియడ్ | | బకాయి | పెనాల్టీ | మొత్తము |
|---|---|---|---|---|---|---|---|
| | | | నుండి | వరకు | | | |
| 1 | 1073086647 | 1,37,375/- | 01/04/2020 | 31/03/2022 | 5,49,500 | 79,692 | 6,29,192 |
| 2 | 1073086648 | 1,20,341/- | 01/04/2020 | 31/03/2022 | 4,81,364 | 69,803 | 5,51,167 |
| 3 | 1073086649 | 2,056/- | 01/04/2020 | 31/03/2022 | 8,224 | 1,189 | 9,413 |
| మొత్తము | | 2,59,772 | | | 10,39,088 | 1,50,684 | 11,89,772 |

G.O.Ms.No.110, ది.08/03/2019 MA&UD వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి M/s.మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రము వారు సాధారణ ప్రజలకు అతి తక్కువ అద్దెలు మరియు లాభరహిత సేవలు అనగా ఉద్యోగ నైపుణ్యత, వైద్య సేవలు, విద్యా రంగపు సేవలు మరియు ఇతర సేవలు అందించుచున్నందున విజయవాడ నగరపాలక సంస్థకు కట్టవలసిన ఆస్థి పన్ను ఈ G.O. జారీ చేసిన తేది నుండి అనగా ది.01/04/2020 నుండి 75% ఆస్థి పన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా ఆదేశించడమైనది.

| వ. సంఖ్య | అస్సెస్మెంట్ నెం. | అర్ధ సం. పన్ను | 75% మినహాయింపు | చెల్లించ వలసిన అర్ధ సం. పన్ను | మినహాయింపు ఇవ్వగా 4 అర్ధ సంవత్సరములకు చెల్లించవలసిన మొత్తము బకాయి |
|---|---|---|---|---|---|
| 1 | 1073086647 | 1,37,375/- | 1,03,031/- | 34,344/- | 1,37,376/- |
| 2 | 1073086648 | 1,20,341/- | 90,256/- | 30,085/- | 1,20,340/- |
| 3 | 1073086649 | 2,056/- | 1,542/- | 514/- | 2,056/- |
| మొత్తము | | 2,59,772/- | 1,94,829/- | 64,943/- | 2,59,772/- |

కావున సదరు G.O.ను అనుసరించి M/s.మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రము వారికి అర్ధ సం. 01/04/2020 నుండి 75% ఆస్థి పన్ను మినహాయింపు అమలుచేయుటకు గాను వ్రాసిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.A6-138695/2019)

9/98- విజయవాడ నగరపాలక సంస్థ ఆధీనములో ఉన్న సి.హెచ్.ఆర్.కె. ఇండోర్ స్టేడియం పటమట మరియు దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం ఆధునికరించడం జరిగింది. దీనికి అనుగుణంగా స్టేడియం లోని ఫీజులను ఈ క్రింద విధంగా సవరించవలసి వచ్చింది.

**<u>నెలవారి ఫీజులు</u>**

| క్రమ.నెం | స్టేడియం పేరు | ప్రస్తుత నెలవారి ఫీజులు (సి.ఆర్.నెం.12/80, ఆర్.సి.స్పోర్ట్స్ 116809/2013 ప్రకారం) | | ప్రతిపాదిత నెలవారి ఫీజులు | |
|---|---|---|---|---|---|
| | | పిల్లలు | పెద్దలు | పిల్లలు | పెద్దలు |
| 1 | దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం (షటిల్) | Rs.200 | Rs.400 | Rs.500 (ఐదువందల రూపాయలు) | Rs.1000 (వెయ్యి రూపాయలు) |
| 2 | సి.హెచ్.ఆర్.కె. ఇండోర్ స్టేడియం (షటిల్) | Rs.200 | Rs.400 | Rs.500 (ఐదువందల రూపాయలు) | Rs.1000 (వెయ్యి రూపాయలు) |

**<u>స్టేడియం అద్దెలు</u>**

| క్రమ.నెం | స్టేడియం పేరు | ప్రస్తుతం వసూలు చేయుచున్న అద్దెలు (సి.ఆర్.నెం.12/80, ఆర్.సి.స్పోర్ట్స్ 116809/2013 ప్రకారం) | | ప్రతిపాదిత అద్దెలు | |
|---|---|---|---|---|---|
| | | క్రీడా కార్యక్రమములకు | ఇతర కార్యక్రమములకు | క్రీడా కార్యక్రమములకు | ఇతర కార్యక్రమములకు |
| 1 | దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియం | Rs.6000 | Rs.15000 | Rs.15,000 (పదిహేను వేల రూపాయలు) | Rs.1,50,000 (ఒక లక్షా యాభై వేల రూపాయలు) |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 2 | సి.హెచ్.ఆర్.కె. ఇండోర్ స్టేడియం | 0 | Rs.3000 | Rs.15,000 (పదిహేను వేల రూపాయలు) | Rs.1,50,000 (ఒక లక్షా యాభై వేల రూపాయలు) |

పైన సవరించిన ఫీజులు మరియు నిబంధనలు ఆమోదమునకు స్థాయీ సంఘం వారి ముందుంచిన ఆఫీసు వారి సూచన చదవడమైనది.

(Rc.Sports-116809/2021)

10/99- విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్ పరిధిలోని వివిధ వార్డులలో రోడ్డు వెడల్పు చేసినప్పుడు తొలగించిన ఇండ్లు, హైటెన్షన్ వైర్లు క్రింద వున్నవి, ఫ్లై ఓవర్ కట్టినప్పుడు, కాలువ గట్ల మీద తొలగించిన ఇండ్ల అసెస్మెంట్లు, డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దు పరచకుండా ఇంటి పన్ను విధించుట, ఇంటి పన్ను రద్దు పరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించుట మరియు అసెస్మెంటు నెంబరు వుండగా అదే ఇంటికి వేరే అసెస్మెంటు నెంబరు విధించుట, మరియు 'O' ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు, నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198, dt.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టం కు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషను చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దుపరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు ఈ దిగువ చూపిన విధముగా కలవు.

| Sl. No. | Particulars | Circle-1 | | Circle-2 | | Circle-3 | | Grand Total | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | No. of Assess ments | Amount | No. of Assess ments | Amount | No. of Asse ssme nts | Amount | No. of Assessm ents | Amount |
| 1 | Zero Plinth Area | 323 | 12,36,717 | 368 | - | 330 | - | 1,021 | 12,36,717 |
| 2 | Double Assessments | 66 | 1,01,75,829 | 250 | 2,60,56,112 | 130 | 93,47,384 | 446 | 4,55,79,325 |
| 3 | Removed Assessments | 533 | 30,08,882 | 876 | 1,49,46,952 | 710 | 2,18,03,228 | 2,119 | 3,97,59,062 |
| | Total | 922 | 1,44,21,428 | 1,494 | 4,10,03,064 | 1,170 | 3,11,50,612 | 3,586 | 8,65,75,104 |

కావున వసూలుకు సాధ్యము కాని 'O' plinth area 1,021 రూ.12,36,717/-, డబుల్ అసెస్మెంట్లు-446 రూ.4,55,79,325/-, తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు 2,119 రూ.3,97,59,062/- వెరసి 3,586 అసెస్మెంట్లు యొక్క డిమాండ్ రూ.8,65,75,104/- రద్దుపరచవచ్చును. సదరు డిమాండ్ రూ.8,65,75,104/- రద్దు పరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచటమైనది.

(Rc.D.C(R)-219/2021)

11/100- శ్రీమతి టి.విజయ గారు తన అర్జీ నందు తన భర్త గారైన టి.గోపి కృష్ణ, TS యన్.యం.ఆర్., కోడ్ నెం.6579 విజయవాడ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:16-07-2020న మరణించినారనియు తన భర్తకు రావలసిన G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము ఎక్స్ గ్రేషియా, మట్టిఖర్చులు, డెత్ బెనిఫిట్స్

తనకు ఇవ్వడానికి తన పిల్లలకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేస్తూ డెత్ బెనిఫిట్స్ అన్ని తనకు ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ టి.గోపి కృష్ణ, TS యన్.యం.ఆర్., వారు టౌన్ ప్లానింగ్ సెక్షన్ నందు పని చేస్తూ ది:16-07-2020న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ వారిచే జారీ చేయబడినది 2) ది:25-01-2021న గల నోటరీ అఫిడవిట్ 3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ (నార్త్), అజిత్ సింగ్ నగర్, తహసిల్దార్ వారిచే జారీ చేయబడినది. AP20 25425485, అప్లికేషను నెం.FAMC012002315483, తేది:06-10-2020న గల సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees వారికి ది:25-11-1993నకు ముందు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి, సదరు మరణించిన ఉద్యోగి ది:02-11-1990న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది. వారి కుటుంబ సభ్యులకు, సదరు జి.ఓ.ప్రకారం ఈ క్రింది తెలిపిన వాటిని చెల్లించుటకు అర్హత కలిగి ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకుగాను పరిశీలనార్థము ఉంచడమైనది.

1) మట్టిఖర్చులు - రూ.15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న పై జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/- మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/- వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి టి.విజయ, భర్త లేటు టి.గోపి కృష్ణ, TS యన్.యం.ఆర్., కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-111836/2021)

12/101- శ్రీమతి వి.నాగరాజి గారు తన అర్జీ నందు తన భర్త గారైన శ్రీ వి.శ్రీనివాసరెడ్డి, TS యన్.యం.ఆర్., కోడ్ నెం.6528 విజయవాడ నగరపాలక సంస్థ హార్టికల్చర్ సెక్షన్ నందు పని చేస్తూ ది:24-07-2020న మరణించినారనియు తన భర్తకు రావలసిన G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము ఎక్స్ గ్రేషియా, మట్టిఖర్చులు, డెత్ బెనిఫిట్స్ తనకు ఇవ్వడానికి తన పిల్లలకు ఎటువంటి అభ్యంతరము లేదని తెలియజేస్తూ డెత్ బెనిఫిట్స్ అన్ని తనకు ఇప్పించవలసినదిగా కోరినారు.

సదరు, శ్రీ వి.శ్రీనివాసరెడ్డి, TS యన్.యం.ఆర్., వారు హార్టికల్చర్ సెక్షన్ నందు పని చేస్తూ ది:24-07-2020న మరణించినందున 1) మరణధృవీకరణ పత్రము, జనన, మరణ రిజిస్ట్రారు, మునిసిపల్ కార్పొరేషన్, విజయవాడ వారిచే జారీ చేయబడినది 2) ది:29-10-2020న గల నోటరీ అఫిడవిట్ 3) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్ ను, విజయవాడ సెంట్రల్, గాంధీనగర్, తహసిల్దార్ వారిచే జారీ చేయబడినది. AP20 17059767,

అప్లికేషను నెం.FAMC012002267856, తేది:25-09-2020న గల సర్టిఫికెట్స్ అన్నీ అర్జీతో పాటు సమర్పించియున్నారు.

G.O.Ms.No.26 ఫైనాన్స్ (HR-I Plg & Policy) డిపార్టుమెంటు, తేది:19-02-2019 ప్రకారము సదరు NMRs/Daily Wage/Full Time/Part Time/Contingent employees వారికి ది:25-11-1993నకు ముందు సర్వీసులో ఉండి చనిపోయిన వారికి, సదరు మరణించిన ఉద్యోగి ది:01-01-1989న అపాయింటుమెంటు అయినట్లుగా NMR ఫైలు నందు లభ్యమైన ఆధారములను బట్టి తెలుస్తుంది. వారి కుటుంబ సభ్యులకు, సదరు జి.ఓ.ప్రకారం ఈ క్రింది తెలిపిన వాటిని చెల్లించుటకు అర్హత కలిగి ఉన్నందున వారి కుటుంబ సభ్యులకు చెల్లించుటకుగాను పరిశీలనార్థము ఉంచడమైనది.

1) మట్టిఖర్చులు - రూ.15,000/-
2) ఎక్స్ గ్రేషియా - రూ.2,00,000/-

కౌన్సిల్ వారి తీర్మానము నెం.71, తేది:22-06-2019న పై జి.ఓ.ను రికార్డు చేస్తూ తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

కావున, మట్టిఖర్చులు రూ.15,000/- మరియు ఎక్స్ గ్రేషియా రూ.2,00,000/- వెరసి మొత్తము రూ.2,15,000/-లను (అక్షరాల రెండు లక్షల పదిహేను వేల రూపాయిలు మాత్రమే) శ్రీమతి వి.నాగరాజ, భర్త లేటు వి.శ్రీనివాసరెడ్డి, TS యన్.యం.ఆర్., కు చెల్లించుటకుగాను స్థాయీ సంఘము వారి అనుమతి కోరుచున్న ఆఫీసు సూచనను చదవడమైనది.
(C5-119112/2020)

13/102- ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ వాహనముల కొనుగోలు మరియు O&M నిమిత్తము MoEF & CC నిధులను విజయవాడ నగరపాలక సంస్థకు కేటాయించారు. హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవడం జరిగినది మరియు కేటాయించిన పనుల యొక్క కాంట్రాక్ట్ కాలం ముగియుచున్నది. హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ వాహనలములను ఉపయోగించి హైవే రోడ్, ప్రధాన రహదారులు మరియు చుట్టుపక్కల రహదారులను శుభ్రపరుచుట జరుగుచున్నది. శుభ్రమైన, చక్కని రహదారులను నిర్వహించడం కొరకు స్వీపింగ్ మెషీన్లు వాహనములు అవసరమున్నందున అధికారులు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు టెండర్లు పిలవలసినదిగా ఆదేశాలు ఇచ్చినారు.

ఇందుమూలముగా అధికారుల ఆదేశాల మేరకు తదుపరి నిర్వహణ కోసం 5 నెలల కాలానికి హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ కొరకు మునుపటి కుదుర్చుకున్న ఒప్పందంలో ఉన్న రేటు ఆధారంగా అంచనా ఈ క్రింది విధముగా తయారు చేయడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరములు | అంచనా మొత్తము |
|---|---|---|
| 1 | డ్రైవర్ కమ్ ఆపరేటర్, విడిభాగాలు మరియు వినియోగ వస్తువులు (కందెనలు, బ్రష్లు మొదలైనవి) డీజిల్ తో సహ్ హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాల ఆపరేషన్ & నిర్వహణ. సేకరించిన దుమ్ము చెత్తను/VMC సమీపంలో పారవేసే ప్రదేశానికి, మరియు షిఫ్ట్ ప్రాతిపదికన సంబంధిత అధికారులు నిర్దేశించినట్లు ప్రతి షిఫ్ట్ కు = 9 గంటలు అంటే 8 పని గంటలు మరియు 1 గంట విరామం ఒక నెలకు పని దినములు. 26 రోజులు / షిఫ్ట్ల మరియు 4 రోజులు వాహన నిర్వహణ మరియు సర్వీసింగ్ కొరకు కేటాయించవలెను. డిపార్టుమెంటల్ అధికారుల ఆదేశాల మేరకు అత్యవసర పరిస్థితుల దృష్ట్యా స్వీపింగ్ మెషీన్ ఎప్పుడైనా 8 గంటల షిఫ్ట్ కంటే ఎక్కువ సమయము స్వీపింగ్ చేయ్యవలెను. పనిరోజులు / షిఫ్టుల ప్రాతిపదికన మాత్రమే చెల్లింపు ఇవ్వబడుతుంది.<br>3 వాహనాలు x 5 నెలలు x 26రోజులు / షిఫ్టు = 390 పని రోజులు / షిఫ్ట్ లు<br><br>390 పని రోజులు / షిఫ్ట్ లు x రూ.11,500.00 ఒక రోజు / షిఫ్ట్ కు = రూ. 44,85,000/- | 44,85,000.00 |
| | **మొత్తము** | 44,85,000.00 |

కావున విజయవాడ నగరపాలక సంస్థలో 3 నెం.లు హెవీ డ్యూటీ ఇండస్ట్రియల్ రోడ్ స్వీపింగ్ మెషీన్ వాహనాలను 5 నెలల కాలానికి ఆపరేషన్ మరియు నిర్వహణ కొరకు టెండర్ పిలుచుటకు తయారుచేసిన అంచనా విలువ రూ.44,85,000.00 పరిపాలన ఆమోదము కొరకు మరియు నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు మరియు ఇ-ప్రొక్యూర్ మెంట్ పద్ధతిపై టెండర్లను పిలుచుటకు అనుమతిని కోరుతూ మరియు తయారు చేసిన ప్రియాంబులును ఆమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.

(Rc.V1-118608/2021)

14/103- ది.05-01-2018న అప్పటి కమీషనరు గారి మౌఖిక ఆదేశముల ప్రకారం విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని 59 శానిటరీ డివిజన్ల యందు “స్వచ్ఛ సర్వేక్షణ-2018” కార్యక్రమములో భాగంగా డివిజనుకు 5 గురు కాంట్రాక్టు వర్కర్లను కాంట్రాక్టర్ల ద్వారా నియమించి ప్రత్యేక పారిశుద్ధ్య పనులు అనగా డివిజన్ల యందు చెత్త, చెదారము, మట్టి మరియు రోడ్డు మార్జిన్లలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించుట, ఎత్తు పల్లములు సరిచేయుట మున్నగు కార్యక్రమములు నిర్వహించవలసినదిగా ఆదేశించటం జరిగినదనియూ తెలియపరచడమైనది.

సదరు కమీషనర్ గారి అదేశానుసారము ది.10-01-2018 నుండి ది.17-03-2018 వరకు మొత్తము 67రోజుల పాటు మూడు షిఫ్టులలో 6గురు కాంట్రాక్టర్ల ద్వారా అవుట్ సోర్సింగ్ వర్కర్లను నియమించి, డివిజన్ల యందు పారిశుద్ధ్యపు పనులు నిర్వహించబడినవి. సమయాభావము వలన సదరు పనులను నామినేషన్ పద్ధతిపై 6గురు కాంట్రాక్టర్లకు అప్పగించడం జరిగినది. సదరు కాంట్రాక్టర్లు ది.10-01-2018 నుండి ది.17-03-2018 వరకు మొత్తము 67 రోజుల పాటు వర్కర్లను మూడు షిఫ్టులలో సరఫరా చేయడం జరిగినది. వాటి వివరములు.

| వరుస నెం. | కాంట్రాక్టరు పేరు సర్వశ్రీ | జనవరి-2018 రూ.లు. | ఫిబ్రవరి-2018 రూ.లు. | మార్చి-2018 రూ.లు. | మొత్తము రూ.లు. |
|---|---|---|---|---|---|
| 1 | టి.రమణమ్మ | 6,66,839 | 9,55,301 | 4,29,390 | 20,51,530 |
| 2 | జి.ఉమ | 5,62,978 | 7,93,454 | 3,20,391 | 16,54,803 |
| 3 | వై.రమాదేవి | 5,93,072 | 9,67,045 | 3,95,259 | 19,53,174 |
| 4 | వాసా చంద్రమ్మ | 2,16,897 | 3,48,283 | NIL | 5,65,180 |
| 5 | ఇ.సూర్య కుమారి | 2,68,277 | 4,99,487 | 2,27,540 | 9,95,304 |
| 6 | పి.సత్యవతి | 3,61,862 | 5,82,062 | 3,38,741 | 12,82,665 |
| మొత్తము | | 26,69,925 | 41,45,632 | 17,11,321 | 85,02,656 |

సదరు 67 రోజులపాటు 59 డివిజన్లలో స్వచ్ఛ సర్వేక్షణ-2018 పారిశుద్ధ్య పనులు నిర్వహించుటకుగాను మొత్తము రూ.85,02,656/-లు (అక్షరాల ఎనభై ఐదు లక్షల రెండు వేల ఆరు వందల యాభై ఆరు రూపాయలు) మాత్రమే ఖర్చు అయినది. సదరు మొత్తములో 50 శాతము 6/2018 నెలలో, 25 శాతము 2/2019 నెలలో కాంట్రాక్టర్లకు చెల్లించటం జరిగినది. ఇంకనూ మిగిలిన 25 శాతము ఆరుగురు కాంట్రాక్టర్లకు చెల్లించవలసియున్నది.

| | | |
|---|---|---|
| 6/2018 లో | 50% చెల్లింపు | రూ.లు. 42,51,329/- |
| 2/2019 లో | 25% చెల్లింపు | రూ.లు. 21,25,666/- |
| | | ---------------------------- |
| | | రూ.లు. 63,76,995 |
| | | ---------------------------- |
| ఇంకనూ 25% చెల్లించవలసినది | | రూ.లు. 21,25,661 |

కావున, స్వచ్ఛ సర్వేక్షణ-2018 కార్యక్రమములో భాగంగా ది.10-01-2018 నుండి ది.17-03-2018 వరకు మొత్తము 67 రోజుల పాటు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని శానిటరీ డివిజన్లలో పారిశుద్ధ్య పనులు మూడు షిఫ్టులలో ఆరుగురు కాంట్రాక్టర్ల ద్వారా అవుట్ సోర్సింగ్ వర్కర్ల ద్వారా నామినేషన్ పద్ధతిపై నిర్వహించటం జరిగినది. సదరు ఆఫీసువారు తీసుకున్న చర్యను క్రమబద్ధీకరించవలసినదిగాను (ర్యాటిఫై) మరియు అందులకు అయిన వ్యయము రూ.85,02,656/-లు మంజూరు చేయవలసినదిగాను సదరు బిల్లుల మొత్తములో లోగడ 50%+25% చెల్లించగా మిగిలిన 25% రూ.21,25,661/-లు ప్రస్తుతము కాంట్రాక్టర్లకు చెల్లించుటకు గాను సదరు మొత్తమును కార్పోరేషన్ జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకు గాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.
(ఆర్.సి.ఎఫ్1-105674/2018)

15/104- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్-3 ఏరియాలో నైట్ శానిటేషన్ నందు పనిచేయుచున్న దేవర రామలక్ష్మి ది.01-11-2021న విధులు నిర్వహించుచుండగా ఉదయం 01:45 ని.లకు వెనుక నుండి లారీ వచ్చి గుద్దడముతో ప్రమాదానికి గురై సంఘటనా స్థలములోనే మరణించటం జరిగినది.

దేవర సౌజన్య తన తల్లి దేవర రామలక్ష్మి ప్రమాదానికి గురై మరణించినందున, తన తండ్రి గ్రుడ్డి వాడు అగుటవలన మరియు ఐదుగురు పిల్లలు ఉన్నందున మానవతా ధృక్పదంతో నష్ట పరిహారము (ఎక్స్ గ్రేషియా) క్రింద రూ.10,00,000/-లు, ఒక ఇల్లు మరియు అవుట్ సోర్సింగ్ పద్ధతిపై ఒక ఉద్యోగము కల్పించవలసినదిగా కోరియున్నది.

ఇందుమూలముగా తెలియచేయునది ఏమనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారి ఉత్తర్వులు G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy) Dt.18-02-2019 ప్రకారము ఎవరైనా కాంట్రాక్టు మరియు అవుట్ సోర్సింగ్ వర్కర్ విధులు యందు ప్రమాదానికి గురై మరణించినచో రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా చెల్లించవచ్చునని తెలిపియున్నారు. కావున, సదరు ప్రభుత్వము వారి ఉత్తర్వుల ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా), JNNURM పధకము క్రింద ఒక ఇంటిని ఉచితముగా ఇవ్వటం గురించి మరియు చనిపోయిన వారి స్థానములో వారి కుమార్తె దేవర సౌజన్యకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగము కల్పించుటకుగాను మరియు చనిపోయిన వారి కుటుంబ సభ్యుల అభ్యర్ధన మేరకు G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy) Dt.18-02-2019 ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) తో పాటుగా అదనముగా మరియొక రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) మొత్తము రూ.10,00,000/-లు (పది లక్షలు) ఆమె భర్త అయిన శ్రీ సన్యాసి అప్పడు గారికి చెల్లించుటకు తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్15-118564/2021)

16/105- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అజిత్ సింగ్ నగర్, ముత్యాలంపాడు మరియు ఏ.పి.ఐ.ఐ.సి కాలనీ నందు వర్మి కంపోస్ట్ ప్లాంట్లు కలవు. సదరు వర్మి కంపోస్ట్ ప్లాంట్లు యందు సేకరించబడిన చెత్త నుండి ఎరువును తయారు చేయబడును.

సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ లో భాగముగా సదరు కంపోస్ట్ ప్లాంట్ల నుండి ఎరువును తయారు చేయడము జరుగుచున్నది. ఇదివరలో విజయవాడ నగరపాలక సంస్థ యందు గల వర్మి కంపోస్ట్ ప్లాంట్ల యందు శ్రీ ఎం.వెంకట సుబ్బారావు, కన్సల్టెంట్ గా 2005వ సంవత్సరము నుండి 2011వ సంవత్సరము వరకు పనిచేసియున్నారు. సదరు వర్మి కంపోస్ట్ ప్లాంట్ల యందు కన్సల్టెంట్ గా శ్రీ ఎం.వెంకట సుబ్బారావు గారిని ది.01-12-2021 నుండి ది.30-11-2022 వరకు 12 నెలల పాటు నెలకు గౌరవ వేతనముగా రూ.20,000/- (అక్షరాల ఇరవై వేల రూపాయలు) ఇచ్చి కార్పోరేషన్ వారి నియమ నిబంధనల ప్రకారము నియమించుటకుగాను మరియు అందులకు అగు వ్యయము నగరపాలక సంస్థ విజయవాడ వారి జనరల్ ఫండ్స్ నుండి ఖర్చు చేయుటకుగాను స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.F1-116288/2021)

17/106- విజయవాడ నగర పాలక సంస్థ పరిధి సర్కిల్ 3 పరిధి లో 2 వ డివిజను లో వున్న శాఖమూరి శివయ్య వీధి, మండలనేని గోపాలకృష్ణయ్య వీధులకు కరెన్సీ నగర్ మెయిన్ రోడ్డు నుండి బోర్డర్ వరకు సిమెంట్ రోడ్లు వేయుటకు స్పెషల్ డెవలప్మెంట్ 2017-2018 నిదుల నుండి రూ.22,22,000.00, రూ.23,70,000.00 లతో ఆమోదించబడి వున్నది. తదుపరి టెండర్లు పిలిచి పైన తెలిపిన సదరు

పనులను ఈ క్రింది తెలిపిన సదరు కాంట్రాక్ట్ వారికి అప్పగించడమైనది. దానికి సంబంధించిన వివరములను ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పని వివరము | అగ్రిమెంట్ నెంబరు & తేది | అంచనా విలువ (రూ.లలో ) | కాంట్రాక్ట్ ఏజెన్సీ |
|---|---|---|---|---|
| 1 | Providing CC Road to Sakamuri Sivaiah street from Currency nagar main road to Border road in 2nd division of Vijayawada municipal corporation. (Rc. EE 3/133848/2018) | అగ్రిమెంట్ No.775/2018-19, 07-03-19 | 22,22,000.00 | Sri C. Bhanu prasad |
| 2 | Providing CC Road to Mandalaneni Gopala krishnaiah street in from Currency nagar main road to Border road in 2nd division of Vijayawada municipal corporation (Rc EE 3/133849/2018) | అగ్రిమెంట్ No.774/2018-19,07-03-19 | 23,70,000.00 | Sri Y. Omkaram |

సదరు పైన తెలిపిన కాంట్రాక్ట్ వారు అనగా శ్రీ సి. భాను ప్రసాద్ గారు క్రమ సంఖ్య మొదటి పనిని ది.21.02.2019 న ప్రారంభించి తేది.06.06.2019న పనిని పూర్తి చేయడము జరిగినది మరియు శ్రీ. వై. ఓంకారం గారు రెండవ పనిని తేది.16.02.2019న ప్రారంభించి తేది. 03.04.2019 న పనిని పూర్తి చేయడం జరిగినది.

తదుపరి పైన తెలిపిన పనులకు అగు వ్యయములను సాధారణ నిధుల నుండి కొంత మొత్తము చెల్లించడమైనది. మరియు ఇంకను కొంత మొత్తము చెల్లించవలసి వున్నది. దానికి సంబంధించిన వివరములను ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| క్రమ సంఖ్య | పనివివరము | కాంట్రాక్ట్ ఏజెన్సీ | అంచనా విలువ (రూ.లలో) | చెల్లించిన బిల్లు (రూ.లలో) | ఇంకనూ చెల్లించవలసిన బిల్లు (రూ.లలో) |
|---|---|---|---|---|---|
| 1 | Providing CC Road to Sakamuri Sivaiah street from Currency nagar main road to Border road in 2nd division of Vijayawada municipal corporation. (Rc. EE 3/133848/2018) | Sri C Bhanu prasad | 19,59,000.00 | 9,00,000.00 | 10,59,000.00 |
| 2 | Providing CC Road to Mandalaneni Gopala krishnaiah street in from Currency nagar main road to Border road in 2nd division of Vijayawada municipal corporation (Rc.EE 3/133849/2018) | Sri Y Omkaram | 20,45,963.00 | 9,00,000.00 | 11,45,963.00 |

పై అధికారుల ఆదేశముల మేరకు మొదటి పనికి ఇంకనూ చెల్లించవలసిన బిల్లు అనగా రూ.10,59,000/- లను సదరు కాంట్రాక్టర్ అనగా శ్రీ సి. భాను ప్రసాద్ వారికి మరియు రెండవ పనికి ఇంకనూ చెల్లించవలసిన బిల్లు రూ.11,45,463/- లను సదరు కాంట్రాక్టర్ అనగా శ్రీ వై. ఓంకారం వారికి సాధారణ నిధుల నుండి చెల్లించుటకు ఆమోదం కోరుచు వ్రాసిన ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.

(Rc.EE-III/113849/2018)

18/107- విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-10-2021 నుండి ది.31-10-2021వ తేదీతో ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.

[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,

స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,

,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,

,, అందరు అధికారులకు,

,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,

,, కమీషనరు గారి టేబులునకు,

,, నోటీసు బోర్డునకు.

**ది.05-11-2021 వ తేదీ శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ చైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

***

19/108- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-2 పరిధిలోని వివిధ వార్డులలో ఖాళీ స్థలము పన్ను రద్దుపరచకుండా ఇంటిపన్ను విధించుట మరియు ఇంటిపన్ను రద్దు పరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించిన అస్సెస్మెంట్లు వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198, dt.24-11-2020 ప్రకారము రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషన్ చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని ఇండ్ల తాలుకా అస్సెస్మెంట్లు VLT to HT మరియు HT to VLT అస్సెస్స్మెంట్లు 71 రూ.75,46,362/- రద్దుపరచవచ్చును. సదరు డిమాండ్ రూ.75,46,362/- రద్దుపరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచటమైనది. (Rc.A8-115828/2021)

20/109- విజయవాడ నగరపాలక సంస్థ మూడు సర్కిల్స్ పరిధి లోని వివిధ వార్డులలో రోడ్డు వెడల్పు చేసినప్పుడు తొలగించిన ఇండ్లు, హైటెన్షన్ వైర్లు క్రింద వున్నవి, ఫ్లై ఓవర్ కట్టినప్పుడు తొలగించిన ఇండ్ల అసెస్మెంట్లు, డబుల్ అసెస్మెంట్లు అనగా ఖాళీ స్థలము పన్ను రద్దుపరచకుండా ఇంటి పన్ను విధించుట, ఇంటి పన్ను రద్దుపరచకుండా ఖాళీ స్థలము పన్ను విధించుట మరియు అసెస్మెంటు నెంబరు వుండగా అదే ఇంటికి వేరే అసెస్మెంటు నెంబరు విధించుట మరియు 'O' ప్లింత్ ఏరియా అసెస్మెంట్లు, నగరపాలక సంస్థ పన్నుల డేటా బేస్ నందు చాలా కాలము నుండి వసూలు కాకుండా ఉన్నవి. ప్రస్తుతం G.O.Ms.No.198, dt.24-11-2020 ప్రకారం రెంటల్ వాల్యూ సిస్టం నుండి కాపిటల్ వాల్యూ సిస్టంకు మార్పు చేయుటకు గాను ఆఫీసు రికార్డుల నందు డేటా ప్యూరిఫికేషను చేసుకొనవలసినదిగా CDMA వారు సూచించినందున అంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్ట్ సెక్షన్ 281 ప్రకారము కమీషనర్ గారు, తమ అభిప్రాయముతో వసూలుకు సాధ్యము కాని పన్ను బకాయిలు స్టాండింగ్ కమిటీ వారి ఆమోదముతో రద్దు పరచవచ్చును. కావున వసూలుకు సాధ్యము కాని తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు ఈ దిగువ చూపిన విధముగా కలవు.

| CIRCLE-I REVENUE<br>ABSTRACT OF PROPERTY TAX WRITE OFF ASSESSMENTS | | | | | | |
|---|---|---|---|---|---|---|
| *Sl. No.* | *Reasons for write off* | *No. of Assessments* | *Arrears* | *Interest* | *Current* | *Total* |
| 1 | DOUBLE ASSESSMENTS | 41 | 2192634 | 3948510 | 142749 | 6283893 |
| 2 | VLT TO HT ASSESSMENTS | 7 | 619414 | 383999 | 118847 | 1122260 |
| 3 | REMOVED ASSESSMENTS | 42 | 226567 | 167648 | 41624 | 435839 |
| 4 | JAKKAMPUDI | 1 | 0 | 0 | 340 | 340 |
| | GRAND TOTAL | 91 | 3038615 | 4500157 | 303560 | 7842332 |

కావున వసూలుకు సాధ్యము కాని డబుల్ అసెస్మెంట్లు-41 రూ.62,83,893/-, VLT to HT అసెస్మెంట్లు-7, రూ.11,22,260/-, తొలగించబడిన ఇండ్ల తాలూకా అసెస్మెంట్లు-42, రూ.4,35,839/- మరియు జక్కంపూడి అసెస్మెంట్-1, రూ.340/- వెరసి 91 అసెస్మెంట్లు యొక్క డిమాండ్ రూ.78,42,332/- రద్దుపరచవచ్చును. సదరు డిమాండ్ రూ.78,42,332/- రద్దు పరచుటకు గాను స్టాండింగ్ కమిటీ వారి నిర్ణయము కొరకు ఉంచటమైనది.

(Rc.D.C(R)-219/2021)

21/110- కౌన్సిల్ వారి తీర్మానం నెంబర్ 96/20-21 తేది. 19.12.2020 ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని సర్కిల్-1 ఏరియాలో 29వ శానిటరీ డివిజను యందు నాగరత్నమ్మ డ్వాక్వా మహిళా గ్రూపు (గ్రూపు కోడ్ నెం.307) నందు డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్న తాడిశెట్టి సామ్రాజ్యం ది.18-10-2020న విధులకు హాజరగుతున్న సమయములో ఉదయం 6 గంటలకు ప్రమాదానికి గురై సంఘటనా స్థలము లోనే మరణించటం జరిగినది.

శ్రీమతి తాడిశెట్టి రమాదేవి, తన అత్త తాడిశెట్టి సామ్రాజ్యం ప్రమాదానికి గురై మరణించినందున, కుటుంబములో ఎవ్వరూ లేనందున మానవతా దృక్పదంతో నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) మరియు ఒక ఇల్లు ఇప్పించవలసినది గా కోరియున్నారు.

అందుపై 29వ డివిజను నందు డ్వాక్వా వర్కరుగా పని చేయుచున్న తాడిశెట్టి సామ్రాజ్యం ది.18-10-2020న ట్రాక్టరు ప్రమాదానికి గురై సంఘటనా స్థలము లోనే మరణించినందున వారి కోడలైన శ్రీమతి తాడిశెట్టి రమాదేవి గారికి G.O.Ms.No.25 FINANCE (HR.I-Plg. & Policy) dt.18-02-2019 ప్రకారము రూ.5,00,000/లు (ఐదు లక్షలు రూపాయలు) నష్ట పరిహారముగా (ఎక్స్ గ్రేషియా) గా కౌన్సిల్ వారి తీర్మానం నెంబర్ 96/20-21, తేది.19.12.2020 ప్రకారము చెల్లించడం జరిగినది.

తాడిశెట్టి సామ్రాజ్యం చనిపోయిన అవుట్ సోర్సింగ్ వర్కర్ గారి కుమార్తె శ్రీమతి కలవకొల్లు దుర్గ గారికి JNNURM పధకము క్రింద ఒక ఇంటిని ఉచితముగా ఇచ్చుట కొరకు తగు నిర్ణయం చేయవలసినదిగా స్థాయి సంఘము వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది.

(ఆర్.సి.ఎఫ్15-126020/2016)

22/111- ముక్కా వెంకటరమణ హైమవతి కళ్యాణమండపము లీజునకు ది.31-01-2018న జరిగిన టెండరు-కం-బహిరంగ వేలము నందు శ్రీ యర్రంశెట్టి దుర్గారావు హెచ్చు మొత్తము రూ.12,12,012/-లకు పాడుకొనియున్నారు. స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.479, ది.08-03-2018వ తేదీన శ్రీ యర్రంశెట్టి దుర్గారావు గారి టెండరును స్థాయీ సంఘము వారు ఆమోదించారు.

శ్రీ యర్రంశెట్టి దుర్గారావు వార్షిక లీజు అద్దెలో రూ.6,06,006/-లను మాత్రమే చెల్లించినారు.

శ్రీ యర్రంశెట్టి దుర్గారావు ది.22-03-2018వ తేదిన ఆఫీసు వారికి తన అర్జీని సమర్పించుతూ సదరు కళ్యాణమండపము నందు మరుగు దొడ్లు మరియు బాత్ రూమ్స్ పూర్తిగా పాడైపోయినవని మరియు కళ్యాణమండపము తలుపులు పూర్తిగా పాడైపోయి ఉపయోగించుకొనుటకు అనువుగా లేవని మరియు వాటర్ పైప్ లైన్లు తనిఖీ చేసి రిపేర్లు చేయించవలెనని, కిటికీలు మరియు షట్టర్స్ పూర్తిగా పాడైపోయినందున వాటి స్థానములో కొత్త వాటిని ఏర్పాటు చేయవలెనని మరియు ఎలక్ట్రిక్ ఫిట్టింగులు మరియు వైరింగ్ లు పాడైపోయినందున వాటి స్థానములో కొత్త వాటిని ఏర్పాటు చేయవలెనని మరియు సదరు కళ్యాణమండపము మొదటి అంతస్తును తనకు సమాచారము

లేకుండా నిర్మాణమును మొదలు పెట్టి నిర్మాణ సామగ్రిని కళ్యాణమండపము ద్వారమునకు అడ్డుగా వేయుట వలన మరియు కళ్యాణమండపము నందు గల వాటర్ ట్యాంకును మొదటి అంతస్తు నిర్మాణమునకు తొలగించినారని, దానివలన నీటి సదుపాయము లేదని, పైన తెలిపిన కారణముల వలన కళ్యాణమండపము తనకు ఫంక్షన్లు చేసుకొనుటకు అనుకూలముగా లేదని, వాటిని త్వరగా రిపేర్లు చేయించి తనకు అప్పగించవలసినదిగా కోరినారు, మరియు శ్రీ యర్రంశెట్టి దుర్గారావు కళ్యాణమండపమును ఈ కారణముల వలన స్వాధీనము చేసుకొనలేదు మరియు అతడు పాడిన మొత్తములో మిగిలిన 50% (లీజు అద్దె మరియు GST) కూడా చెల్లించలేదు. అందువలన అతనికి కళ్యాణమండపమును స్వాదీనపరచలేదు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-I వారి యు.ఓ.నోటు నందు సదరు కళ్యాణమండపముపై మొదటి అంతస్థు నిర్మించుటకుగాను ది.08-04-2018న నిర్మాణము ప్రారంభించి SC SP గ్రాంట్ నందు నిధులు లభ్యత లేనందున కాంట్రాక్టరు నిర్మాణమును నిలిపివేయడమైనదని తెలిపియున్నారు.

తదుపరి టెండరుదారుడు తాను చెల్లించిన మొత్తమును తిరిగి తనకు చెల్లించవలసిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకున్నందున, చెల్లించిన లీజు అద్దె రూ.6,06,006/-ల నుండి GST అమౌంట్ రూ.1,09,081/- మరియు టెండరు ప్రకటన వ్యయము రూ.1,10,000/- కలిపి మొత్తము రూ.2,19,081-/లను మినహాయించి మిగిలిన మొత్తము రూ.3,86,925/-లను శ్రీ యర్రంశెట్టి దుర్గారావు, టెండర్ దారునకు చెల్లించు నిమిత్తము నిర్ణయము కొరకు స్థాయీ సంఘము వారి ముందు ఉంచగా స్థాయీ సంఘము తీర్మానము నెం.37, ది.11-09-2019 ద్వారా టెండరుదారుడు చెల్లించిన మొత్తములో 50% తిరిగి చెల్లించుటకు ఆమోదించుచూ తీర్మానించినారు.

సదరు తీర్మానమును అనుసరించి టెండరుదారుడు చెల్లించిన రూ.6,06,006/-ల నుండి 50% అనగా రూ.3,03,003/-లను టెండరుదారుడు శ్రీ యర్రంశెట్టి దుర్గారావుకు తిరిగి చెల్లించటమైనది. మిగిలిన 50% అనగా రూ.3,03,003/-లను విజయవాడ నగరపాలక సంస్థ నిధులకు జమచేయడమైనది.

శ్రీ యర్రంశెట్టి దుర్గారావు మరల మిగిలిన 50% అనగా రూ.3,03,003/-లు కూడా తిరిగి ఇప్పించవలసినదిగా దరఖాస్తు చేసుకున్నందున మరియు స్థాయీ సంఘము సభ్యులు తీర్మానము నెం.37, ది.11-09-2019 ను పునఃపరిశీలనార్ధము మరల స్థాయీ సంఘము ముందు ఉంచవలసిందిగా కోరియున్నారు.

స్థాయీ సంఘము బైలా నెం.58 ప్రకారము ఒకసారి తీర్మానించిన పునఃపరిశీలన నిమిత్తము 3 నెలల కాలము లోపు సదరు తీర్మానముపై ఎటువంటి చెర్యలు గైకొనక 3 నెలల కాల పరిమితి తదుపరి రెండింట మూడొంతుల మెజారిటీ సభ్యుల ఆమోదముతో పునఃపరిశీలనార్ధము ఉంచవచ్చు.

అందుపై స్థాయీ సంఘము తీర్మానము నెం.37, ది.11-09-2019 చేసి 3 నెలల కాల పరిమితి దాటియున్నది. మరియు 2/3rd మెజారిటీ సభ్యులు సదరు తీర్మానము పునఃపరిశీలన కొరకు కోరియున్నందున స్థాయీ సంఘము వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.N4-106102/2018)

23/112- విజయవాడ నగరపాలక సంస్థ మధ్య నియోజకవర్గము నందు గల నున్న మెయిన్ రోడ్ పైపుల రోడ్డు నుండి ఇన్నర్ రింగ్ రోడ్ జంక్షన్ (కండ్రిక) వరకు ట్రాఫిక్ రద్దీ వలన మరియు అధిక వర్షముల కారణముగా బాగా పాడయి గోతులు పడి, ద్వి చక్ర వాహనదారులకు మరియు పెద్ద వాహనములకు తీవ్రముగా ఇబ్బంది కలుగుచు ప్రమాదములు జరుగుచున్నవి. సదరు రోడ్డు దుస్థితిపై తరచూ

వార్తా కధనములు ప్రచురింపబడుచున్నవి. సంబంధిత R&B డిపార్టుమెంటు వారు నిధుల లేమి కారణముగా రిపేరు పనులు చేపట్టుటలేదు. ఈ రోడ్డుకు అనుసంధానముగా 58,60,61,63 మరియు 64 డివిజన్ లము నివసించు ప్రజలు ఉన్నందున వారి సౌకర్యము మరియు ప్రమాదములు నివారణ కొరకు రిపేరు పనులు నగరపాలక సంస్థ చేపట్టవలసిన ఆవశ్యకత ఉన్నది.

కావున, నున్న మెయిన్ రోడ్డు పైపుల రోడ్డు నుండి ఇన్నర్ రింగ్ రోడ్డు జంక్షన్ (కండ్రిక) వరకు పెద్ద పెద్ద గోతులను పూడ్చి హాట్ మిక్స్ తో బి.టి. ప్యాచ్ వర్క్ పనిని చేపట్టుటకు ఈ క్రింది విధముగా అంచనాలు తయారు చేయబడినవి.

| వరుస సంఖ్య | పని పేరు | అంచనా విలువ రూ.(లక్షలలో) |
|---|---|---|
| 1 | Providing BT Patch works to Nunna Main Road in between Pipula Road junction to IRR junction in Circle-2 Area. | 31.97 |

పైన తెలుపబడిన పనిని, ఆ పనికి ఎదురుగా చూపబడిన అంచనా వ్యయముతో చేపట్టుటకు గాను పరిపాలనా ఆమోదము కొరకు స్థాయి సంఘం వారి ముందుంచడమైనది.

(Rc.E11-118645/2021)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
గౌరవనీయులైన స్థాయీ సంఘ ఛైర్ పర్సన్
మరియు మేయరు గారికి
మరియు స్థాయీ సంఘ సభ్యులకు,
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**తేది: 05-11-2021**

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – స్థాయీ సంఘ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.05-11-2021 శుక్రవారం సాయంత్రం గం.04-00 లకు జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: గౌ. డిప్యూటీ మేయర్ గార్లకు,
అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు,
,, కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.05-11-2021 శుక్రవారం సాయంత్రం గం.4.00 లకు జరిగిన**

**స్థాయీ సంఘ సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/90 | ధృవీకరించడమైనది. |
| 2/91 | ఆమోదించడమైనది. |
| 3/92 | ఆమోదించడమైనది. |
| 4/93 | ఆమోదించడమైనది. |
| 5/94 | ఆమోదించడమైనది. |
| 6/95 | వాయిదా వేయడమైనది. |
| 7/96 | కౌన్సిల్ సమావేశము నందు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది. |
| 8/97 | వాయిదా వేయడమైనది. |
| 9/98 | ఆమోదించడమైనది. |
| 10/99 | ఆమోదించడమైనది. |
| 11/100 | ఆమోదించడమైనది. |
| 12/101 | ఆమోదించడమైనది. |
| 13/102 | ఆమోదించడమైనది. |
| 14/103 | ఆమోదించడమైనది. |
| 15/104 | ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము ఎక్స్-గ్రేషియా రూ.5.00 లక్షలు చెల్లించుటకు తీర్మానించుచూ, అదనముగా ఎక్స్-గ్రేషియా రూ.5.00 లక్షలు చెల్లింపు, ఇల్లు కేటాయింపు మరియు ఉద్యోగమునకు సంబంధించిన అంశముల విషయముపై కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 16/105 | వాయిదా వేయడమైనది. |
| 17/106 | ఆమోదించడమైనది. |
| 18/107 | రికార్డు చేయడమైనది. |
| 19/108 | ఆమోదించడమైనది. |
| 20/109 | ఆమోదించడమైనది. |
| 21/110 | కౌన్సిల్ వారి ముందుంచుటకు తీర్మానించడమైనది. |
| 22/111 | నగరపాలక సంస్థ జమ చేసిన రూ.3,03,003/- ల నుండి టెండర్ ప్రకటనకు అయిన వ్యయము రూ.1,10,000/-లు మినహాయించి మిగిలిన మొత్తము చెల్లించుటకు తీర్మానించడమైనది. |
| 23/112 | ప్రతిపాదిత రోడ్డు R&B వారికి చెందినదైనందున మరియు రోడ్డు యొక్క ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా R&B వారి నుండి పని యొక్క పురోగతిపై లిఖితపూర్వకముగా సమాచారము తీసుకొనిన తర్వాత, తదుపరి చర్యలు తీసుకొనుటకు ఆమోదించడమైనది. |

సం./-రాయన భాగ్యలక్ష్మి,
స్థాయీ సంఘు చైర్ పర్సన్ మరియు మేయర్,
విజయవాడ నగరపాలక సంస్థ,

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎజెండా లోని 18/107 వ అంశమునకు అనుబంధము:

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-10-2021 నుండి 31-10-2021 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు (1)

| వ. నెం. | వివరములు | 1-10-2021 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2021 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 1 | **జనరల్ ఫండ్స్** | | | | | |
| a | జనరల్ ఫండ్స్ (Bank Accounts) | 1,60,03,174 | **9,93,14,178** | 11,53,17,352 | **10,80,34,615** | 72,82,737 |
| b | పి. ఎఫ్. అక్కౌంట్ (PF Account) | 5,33,60,316 | 1,20,12,397 | 6,53,72,713 | 1,18,23,255 | 5,35,49,458 |
| 2 | విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ పి.డి. అకౌంట్ (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ఖాతా) | 7,82,98,289 | 13,47,59,950 | 21,30,58,239 | 10,93,94,818 | 10,36,63,421 |
| 3 | అమృత్ పథకము | 1,99,51,084 | 0 | 1,99,51,084 | 0 | 1,99,51,084 |
| 4 | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 208,57,65,965 | 0 | 208,57,65,965 | 8,40,59,663 | 200,17,06,302 |
| 4 a | 14 వ ఆర్థిక సంఘము (14th Finance) (Performance Grant - ట్రెజరీ ) | 13,25,63,038 | 0 | 13,25,63,038 | 0 | 13,25,63,038 |
| 5 | 15 వ ఆర్థిక సంఘము (15th Finance) (సి.ఎఫ్.యం.ఎస్ - ట్రెజరీ ) | 124,00,00,000 | 0 | 124,00,00,000 | 0 | 124,00,00,000 |
| 6 | **ఇతర ఫండ్స్** | | 0 | | 0 | |
| 1 | జక్కంపూడి లే అవుట్ (Jakkampudi Layout) | 4,28,118 | 0 | 4,28,118 | 0 | 4,28,118 |
| 2 | జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం (JnNURM) | 4,26,768 | 0 | 4,26,768 | 0 | 4,26,768 |
| 3 | ఎస్.బి.ఐ.( జె.ఎన్.ఎన్.యు.ఆర్.యం ) హౌసింగ్ లోన్ | 30,72,180 | 0 | 30,72,180 | 0 | 30,72,180 |
| 4 | యం.పి.గ్రాంట్ ఫండ్స్ (M.P. Grants 17th Loke Sabha) | 38,97,604 | 0 | 38,97,604 | 22,66,846 | 16,30,758 |
| 5 | ఎస్.జె.ఎస్.ఆర్.వై.ఫండ్స్ (SJSRY) | 1,03,24,133 | 0 | 1,03,24,133 | 0 | 1,03,24,133 |
| 6 | రే (RAY) | 1,09,40,324 | 0 | 1,09,40,324 | 0 | 1,09,40,324 |
| 7 | ఎ సి డి పి / ఎస్ డి ఎఫ్ (ACDP/SDF) | 32,58,021 | 0 | 32,58,021 | 0 | 32,58,021 |
| 8 | రోడ్డు గ్రాంట్ (Road Grant) | 16,927 | 0 | 16,927 | 0 | 16,927 |
| 9 | స్టేట్ ఫైనాన్స్ కమీషన్ ఫండ్స్ (SFC) మరియు కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణమునకు సంబంధించిన వాటర్ వర్క్స్ మరియు జంక్షన్ ల అభివృద్ధి నిమిత్తం | 89,26,832 | 0 | 89,26,832 | 0 | 89,26,832 |

విజయవాడ నగరపాలక సంస్థ హెచ్.యం.సి.యక్ట్ లోని సెక్షన్ 193 ననుసరించి ది.1-10-2021 నుండి 31-10-2021 వ తేదితో ముగియు వారాంతపు జమ ఖర్చు వివరములు

(2)

| వ. నెం. | వివరములు | 1-10-2021 నాటి ప్రారంభ నిల్వ | ఆదాయము | మొత్తం | ఖర్చులు | 31-10-2021 నాటికి అంత్య నిల్వలు |
|---|---|---|---|---|---|---|
| 10 | లబ్దిదారుల వాటా (జె .ఎన్. ఎన్. యు. ఆర్ .యం) | 24,74,020 | 2,95,000 | 27,69,020 | 0 | 27,69,020 |
| 11 | జాతీయ పట్టణ జీవనోపాధి పథకము (NULM) | 17,43,867 | 0 | 17,43,867 | 0 | 17,43,867 |
| 12 | జాతీయ మత్స్య అభివృద్ధి నిధులు (NFDB) | 2,20,649 | 0 | 2,20,649 | 0 | 2,20,649 |
| 13 | సోలార్ పవర్ ప్యాక్ (Solar Power Pack) | 31,313 | 0 | 31,313 | 0 | 31,313 |
| 14 | ఉడా కాలనీ పనులు (UDA Colony Works) | 959 | 0 | 959 | 0 | 959 |
| 15 | ఇరిగేషన్ ప్రాజెక్టు (Irrigation Project) | 88,12,342 | 0 | 88,12,342 | 68,40,156 | 19,72,186 |
| 16 | సి. ఆర్ . డి . ఎ. ఫండ్స్ (CRDA Funds) | 1,99,868 | 0 | 1,99,868 | 0 | 1,99,868 |
| 17 | కనకదుర్గా ఫ్లైవోవర్ నిర్మాణములో నష్టపోయిన వారికి నష్ట పరిహారము | 86,26,795 | 0 | 86,26,795 | 0 | 86,26,795 |
| 18 | యం పి కేశినేని నాని ఫండ్స్ (M.P.Grant K.Nani) | 35,43,297 | 0 | 35,43,297 | 0 | 35,43,297 |
| 19 | హడ్కో సి యస్ ఆర్ ఫండ్స్ (HUDCO CSR) | 5,82,177 | 0 | 5,82,177 | 0 | 5,82,177 |
| 20 | బి పి యస్ అక్కౌంట్ (BPS Account) | 2,20,516 | 0 | 2,20,516 | 0 | 2,20,516 |
| 21 | యన్ యు హెచ్ యం అక్కౌంట్ (NUHM) | 35,75,597 | 0 | 35,75,597 | 0 | 35,75,597 |
| 22 | స్వచ్ఛాంధ్ర ఫండ్స్ (Swatchandhra Funds) | 30,091 | 0 | 30,091 | 0 | 30,091 |
| 23 | కృష్ణా పుష్కరం -2016 నిధులు | 29,902 | 0 | 29,902 | 0 | 29,902 |
| 24 | మహిళా పార్లమెంటు సదస్సు 2017 నిర్వహణ కొరకు | 32,524 | 0 | 32,524 | 0 | 32,524 |
| 25 | షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ గ్రాంట్ (SCSP) | 75,165 | 0 | 75,165 | 0 | 75,165 |
| 26 | వీధి దీపాల తరలింపు నిమిత్తం మెట్రో నిధులు | 23,71,696 | 0 | 23,71,696 | 0 | 23,71,696 |
| 27 | ట్రైబల్ సబ్ ప్లాన్ గ్రాంట్ (TSP) | 1,72,670 | 0 | 1,72,670 | 0 | 1,72,670 |
| 28 | కాలుష్య నియంత్రణ మండలి (PCB) | 2,70,68,556 | 0 | 2,70,68,556 | 0 | 2,70,68,556 |

1-10 -2021 నుండి 31-10-2021 వరకు జమా ఖర్చుల వివరముల పట్టిక (3)

| వ.సెం. | జమలు | మొత్తం (రూ.) |
|---|---|---|
| 1 | పన్నులు | 6,78,86,400 |
| 2 | ఇతర పన్నులు | 4,07,21,945 |
| 3 | వృత్తి పన్ను | 1,53,23,417 |
| 4 | ఇతరములు | 11,01,42,366 |
| | **మొత్తం** | **23,40,74,128** |
| | **ఖర్చులు** | |
| 1 | కాంట్రాక్టర్లకు చెల్లింపులు | 2,44,09,760 |
| 2 | కాంట్రాక్టు లేబరుకు చెల్లింపులు | 22,56,119 |
| 3 | గౌరవనీయ మేయర్, డిప్యూటీ మేయర్, కార్పోరేటర్లు మరియు కో ఆప్టెడ్ మెంబర్ల గౌరవ వేతనములు మరియు కన్వేయన్స్ ఎలవెన్స్ | 4,42,490 |
| 4 | జీత భత్యములు | 48,17,267 |
| 5 | ఇన్ కం టాక్స్ చెల్లింపులు | 1,95,228 |
| 6 | ఇ.ఎస్.ఐ & ఇ పి ఎఫ్ చెల్లింపులు | 1,64,47,901 |
| 7 | జి ఎస్ టి చెల్లింపులు | 1,10,03,548 |
| 8 | వాహనముల ఇన్సూరెన్స్ చెల్లింపులు | 13,40,348 |
| 9 | వాహనముల అద్దె చెల్లింపులు | 7,36,177 |
| 10 | ఇంజినీరింగ్ సెక్షన్ "సి" బిల్లులు | 1,98,758 |
| 11 | అక్కౌంట్స్ సెక్షన్ "సి" బిల్లులు | 2,81,545 |
| 12 | వెహికల్ డిపో "సి" బిల్లులు | 23,95,653 |
| 13 | పి. అర్.ఓ. సెక్షన్ "సి" బిల్లులు | 35,697 |
| 14 | హెల్త్ సెక్షన్ "సి" బిల్లులు | 50,424 |
| 15 | సెక్రటరి సెల్ "సి" బిల్లులు | 18,522 |
| 16 | సి సెక్షన్ "సి" బిల్లులు | 30,000 |
| 17 | వార్డు సెక్రెటరీ సెల్ "సి" బిల్లులు | 3,69,567 |
| 18 | స్టేషనరీ మరియు ప్రింటింగ్ | 20,000 |
| 19 | టెలిఫోన్ బిల్లులు | 7,10,465 |
| 20 | పోస్టల్ ఛార్జీలు | 9,000 |
| 21 | క్వాలిటి కంట్రోల్ ఛార్జీలు | 15,99,629 |
| 22 | టెండర్ నోటిఫికేషన్ / ప్రకటనల ఛార్జీలు | 9,27,434 |
| 23 | హెచ్.యస్.డి.ఆయిల్ కొనుగోలు | 1,38,30,842 |
| 24 | పెట్రోల్ కొనుగోలు | 9,28,044 |
| 25 | వార్డు సెక్రటేరియట్స్ కార్యాలయ భవనముల అద్దెలు | 6,80,197 |
| 26 | సీనరేజ్ ఛార్జీలు | 4,00,000 |
| 27 | ఎస్ బి ఐ 100 కోట్లు లోన్ | 2,39,00,000 |
| | మొత్తము | **10,80,34,615** |

(4)

విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్ (ట్రెజరీ - సి.ఎఫ్.ఎం.ఎస్ ) పి.డి. అకౌంట్ నెం.8448001020102001001VN ద్వారా చెల్లింపునకు సి.ఎఫ్.ఎం.ఎస్. లో అక్టోబర్ 2021 నెలకు గాను పంపబడిన బిల్లుల వివరములు

| వ.సెం. | వివరములు | మొత్తం (రూ ) |
|---|---|---|
| 1 | సి సి ఛార్జీలు | 9,75,36,431 |
| 2 | అమృత్ పధకము (కాంట్రాక్ట్ పేమెంట్ ) | 20,68,362 |
| 3 | కాంట్రాక్ట్ పేమెంట్ (75 కోట్లు) | 97,90,025 |
| | మొత్తము | **10,93,94,818** |

సం./- ఏలూరి అశోక్ మౌర్య,
ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

03/11/21